# విడాకులకాని

## —అవధానుల సుధాకరరావు



"బాగా పొద్దు పోయింది. బస్సు దొరక లేదా ?" సునీత లోపలికి అడుగు పెట్టగానే ప్రశ్న వినిపించింది. మోహన్ వాలుకుర్చీలో టీపాయ్ మీద కాళ్లు జాపి కూర్చున్నాడు. పెదవుల మధ్య సిగరెట్టు వెలుగుతోంది. అతని కంఠం వ్యంగంగా వుంది.

"పనెక్కువగా వుంటేను..."

"అశోకా హోటల్లోనా...?"

తీక్షణంగా చూసింది సునీత.

"గాడిదలా చాకిరీ చేసి, అలిసిపోయి — కాస్త హోటల్‌కి వెళ్ళినా తప్పేనా ?"

మోహన్ సిగరెట్టు పొగని ఆమె మొహం మీదకి ఊదాడు విలాసంగా.

"పక్కన మగాడు లేకుంటే టిఫిన్ రుచించదా ?" తాపీగా అడిగేడు.

ఇదన్నమాట అతని మనసులోని ఉద్దేశం. లాస్టవర్‌లో మేనేజర్ పిలిచి, అర్జెంటనిచెప్పి బండెడు పని అప్పగించేడు. తను ఒక్కతే చేస్తే రాత్రి పదయ్యేది. ఆపద్బాంధవుడిలా రాముా ఆదుకున్నాడు. తనకేం సంబంధం లేకున్నా, తనతోపాటు కూర్చుని సగం పనిచేసి పెట్టాడు. ఇద్దరూ కలిసే బయల్దేరారు. బాగా ఆకలిగా వుండడంతో తనే హోటల్‌కి వెళ్దామని కోరింది.

లోపల్నుంచి బాబు ఏడుపు వినిపించి, వడివడిగా లోపలికి వెళ్లిపోయింది సునీత.

* * *

రాత్రి పదిన్నర సమయం—

డబుల్‌కాట్ బెడ్ పక్కనే ఉయ్యాల. అందులో ఏడాది వయసున్న బాబు నిదురిస్తున్నాడు. గదిలో నీలిరంగు జీరో బల్బు వెలుగుతోంది.

మోహన్ కౌగిట్లో ఒదిగిపోయి వుంది సునీత. ఆమె రెండు చేతులు అతని శరీరాన్ని పెనవేసి వున్నాయి. అనిర్వచనీయమైన హాయితో కళ్లు మూసుకుంది సునీత.

"రాముా గుర్తొచ్చాడా ?" అన్న అతని ప్రశ్న ఆమె అనుభూతిని చెదరగొట్టింది. మనసు జుగుప్సతో, అసహ్యంతో నిండిపోయింది. ఛీ...అని అతన్ని విదిలించుకుంది.

వెళ్ళి వేరే పడుకుంది. ఆమె దృష్టిలో భర్తగా అతని స్థానం ఒక్కొక్కమెట్టే దిగుతూ, గౌరవం తగ్గుతూ, ప్రేమ కనిపించకుండా పోతూ... చివరికతని స్థానం? ఆమె ఇచ్చే విలువ??

* * *

ఒకరోజు ఉదయం ఆరున్నర అవుతుందప్పుడు. సునీత వంట హడావుడిలో వుంది. మళ్లీ బాబు లేచాడంటే పడనివ్వడని చకచకా పనులు చేసుకుంటుంటే—

"ఏమండీ" అన్న పిలుపు వినబడింది. సునీత వెళ్ళి తలుపు తీసింది. ఎదురుగా రాము...

"రండి. ఏమిటిలా వచ్చారు ?" ఆశ్చర్యపోతూ అడిగింది.

"ఏంలేదండి, అర్జెంటుగా ఊరెళ్తున్నాను. ఈ శలవు కాగితంమీాకు ఇద్దామని" అని, జేబులోంచి కాగితం తీసి అందించేడు.

"ఉండండి కాఫీ తాగి వెళ్దురుగాని."

"అబ్బే, ఇప్పుడొద్దండీ ! బస్సు వెళ్ళిపోతుంది" అని హడావుడిగా వెళ్లిపోయాడు రెండు నిమిషాలైనా కాకముందే—

"ఎందుకొచ్చాడు ... రాత్రి నిద్రపట్ట లేదటనా...?" వోట్లో ప్రబ్ఫతో మోహన్ ప్రత్యక్షం. సునీతకి ఒళ్ళు మండింది. ఈ ధోరణి ఆమెకి దుర్భరంగా వుంది. తనని తను నిగ్రహించుకోలేక పోయింది.

"ఆ ఏడ్చే ఏడుపేదో సరిగా ఏడిస్తే బాగుంటుంది !" అంది దురుసుగా.

ఆశ్చర్యంతో మోహన్ నోరు తెరుచుకుంది. ఆమె అంత పెద్దమాట అంటుందనుకోలేదు.

"ఇంటికి రావలసిన అవసరమేమిటి అతనికి ?"

"వుంది కాబట్టే వచ్చాడు. ఒక ఆఫీసులో పని చేస్తున్నప్పుడు ఇలాంటివి సహజం" అంది సునీత తొణక్కుండా.

"ఇలాంటివి నాకు యిష్టముండదు." మొహం ముడుచుకున్నాడు మోహన్. సునీతకి తిక్కరేగింది. అతని ఇరుకు మనస్తత్వం తెలిసి రోత పుట్టింది.

**ధర్మపథం**

# మహనీయుల అధిక్షేపం

— బులుసు వేంకటరమణయ్య

మహనీయుల అధిక్షేపమంటే మహనీయులను గురించి ఇతరులు చేసిన అధిక్షేపమని అర్థం. అంతేకాని మహనీయులు చేసిన అధిక్షేపమని అనుకోరాదు. ఎవరైనా మహనీయులను ఎగతాళిచేసి, తాత్కాలికంగా ఆనందించవచ్చును గాని, దానివల్ల కలగబోయే అనర్థాలు మొదట గుర్తు పెట్టుకోవాలి. యాదవులు కృష్ణుని కుమారునికి ఆడవేషం వేయించి, మునులను అధిక్షేపించదలచి యాదవ కులాని కంతకూ వినాశాన్ని తెచ్చుకొన్నారు గదా! ఇది భాగవతం చదివిన వారికి తెలిసిన గాథ. ఏ కొద్ది మందికో తెలిసిన మరొక చక్కని గాథ ఉన్నది.

అష్టవంకరలు కల ముని అష్టావక్రుడు. అతని వికార రూపాన్ని బట్టే అతనికి ఆ పేరు కలిగి వుండవచ్చు. అతడు కంఠం వరకూ నీటిలో నిలుచుండి ఎన్నోయేండ్లు తపస్సు చేశారు. దేవదానవ యుద్ధంలో గెలిచిన దేవతలు మేరు పర్వతంపై వైభవంగా ఉత్సవాలు చేసుకుంటూ ఉండగా వాటిని చూడడానికి రంభ, తిలోత్తమ మొదలైన అప్సరసలంతా వెళుతూ ఈ అష్టావక్రుని తపోనియమానికి మిక్కిలి ఆశ్చర్యపడి స్తుతించారు. ఆతడు ప్రసన్నుడై "మీకేమి కావాలో కోరుకోండి" అని అన్నాడు. రంభ మున్నగు కొందరు "నీవు ప్రసన్నుడవు కావడమే మాకు పది వేలు. మాకు మరే కోరిక లేదు" అన్నారు. కొందరు "నీవు అనుగ్రహిస్తే శ్రీహరి మాకు భర్త అయ్యేటట్టు చెయ్యి" అన్నారు. దాని కతడు "సరే! అలాగేజరుగుతుంది" అని వరమిచ్చాడు.

అప్పటికి అతని తపస్సు ముగిసింది. నీటి నుంచి బయటికి వచ్చినప్పుడు అతని అష్టావక్రమైన వికార స్వరూపం కనబడింది. దానిని చూచి, ఆ వరం కోరిన అప్సరసలు నవ్వి హేళన చేశారు. దానికాముని కోపించి "నన్ను హేళన చేసిన మీరు దస్యులకు చిక్కుదురు గాక!" అని శాపమిచ్చాడు. వెంటనే వాళ్ళు "మా అపరాధాన్ని క్షమించి, అనుగ్రహించా" అని అతని కాళ్ళపైబడి ప్రార్థించగా, ఆయన అనుగ్రహించి "మీరు దస్యులకు చిక్కినా అల్పకాలంలోనే మీ నివాసమైన స్వర్గాన్ని చేరుకుంటారు" అని చెప్పి వెళిపోయాడు.

ఆ అప్సరసలే నరకాసురునిచే చెరలో ఉంచబడి శ్రీకృష్ణునివల్ల విడుదల పొందారు. అతనినే వరించారు. మునుల శాపం వల్ల యాదవ కులమంతా నశించగా, శ్రీకృష్ణుని అష్టమహిషులు భర్త మరణానంతరం సహగమనం చేశారు. అంతకు ముందే శ్రీకృష్ణుని ఆదేశాన్ని అనుసరించి, అర్జునుడు విగత భర్తృకలైన యువతులకు రక్షకుడుగా ద్వారక నుండి సురక్షిత స్థలానికి తీసుకొని వెళ్ళుచుండగా దస్యులు అడ్డగించారు. అర్జునుడు వారి చేతుల్లో ఓడిపోయాడు. శ్రీకృష్ణుని భార్యలు అష్టావక్రుని శాపం వల్ల దస్యుల చేతులో చిక్కారు. తర్వాత స్వల్ప కాలంలోనే దేహత్యాగం చేసి అప్సరసలయి స్వర్గానికి వెళ్ళిపోయారు.

ప్రభావ వంతులైన మహనీయులను అధిక్షేపిస్తే అది ఊరికేపోదు అవతార పురుషులకు కూడా దాని దెబ్బతగులకమానదు. ఈ విషయాన్ని గ్రహించి అట్టివారిని హేళన చెయ్యకూడదు. వారినే కాదు. ఎవ్వరినీ హేళన చెయ్యడం మేలుకాదు. అది మానవులకు కళంకం.

## నాకు విడాకులు కావాలి

"మరేది యిష్టం? నెల కాగానే ఏనిమిది వందలు తెచ్చి, చేతిలోపోస్తే పరమానందంగా వుంటుందా? భార్య సంపాదనా కావాలి, భార్యకిపరాయిమగాడిగాలి తగలకుండావుండాలి. వండ్రఫుల్, మీలాంటి మగాళ్ళే దేశంనిండా వుంటే — మాకింకేం కావాలండీ" ఆమె ఎగతాళికి మోహన్ ముఖంనల్లబడింది.

"ఆడది గడప దాటిందంటేనే అనుమానమా! ఒక్క పది నిమిషాలు ఆలస్యమయ్యేసరికి—మీ ఊహల్లో ఆమె ఓ మగాడి పక్కలో వుంటుంది. మీరెన్ని వెధవ పనులు చేసినా—శ్రీరామచంద్రులు! మేమెంత మంచిగా వున్నా నీతిలేని వాళ్ళమే..."

"స్టాపిట్" ఆమె వాగ్ధాటిని ఖండించాడు మోహన్. అతని మొహం కందగడ్డలా అయింది.

"పెద్ద పెద్ద కబుర్లు చాలా చెబుతున్నావు, నాకు విడాకులు కావాలి!" అన్నాడు.

ఆమె భయపడలేదు. అదొక సామాన్య విషయంగా భావించింది.

"నాకూ ఇష్టమే... ఆ పని త్వరగా చూడండి..." శాంతంగా చెప్పింది. మోహన్ నివ్వెరపోయాడు.

"ఈమె ఆడది కాదా! ఏ మాత్రం కలత పడదేం? తన బ్రతుకు పాడు చెయ్యవద్దని ప్రాధేయ పడదేం?" అనుకున్నాడు మోహన్.

* * *

కొంత వ్యవధి తరువాత— కోర్టు ఆ జంటకి విడాకులు అనుమతించింది. ఇక ఎవరి బ్రతుకు వాళ్ళదే!

అతని ఇంట్లో తన సామాను తెచ్చుకోవడం కోసం సునీత అక్కడికి వెళ్ళింది.

మోహన్‌కి లోలోపల కొంత దిగులుగా వుంది... పైకి మాత్రం గంభీరంగా వున్నాడు.

వంట గదిలో వుంది సునీత, తనసామాను సర్దుకుంటూ. మోహన్ వచ్చి తలుపుకానుకొని నిల్చున్నాడు.

"తొందర పడ్డానని తరువాత బాధపడి ప్రయోజనం వుండదు—!" ఆమెనిబెదిరిస్తూ అన్నాడు. ఆమె నిశ్చింతగా వుండటం అతనికి బాధగా వుంది. తనలా ఆమె కూడా బాధ పడితే తృప్తి...

చేస్తున్న పని ఆపి తలెత్తి చూసింది సునీత... తను ఈ నిర్ణయానికి ఎలా వచ్చిందో చెప్పాలనుకుంది. ఎందుకు తన గుండె రాయి చేసుకోవలసి వచ్చిందో అతనికి తెలియాలి.

"మీలాంటి వెధవతి పెళ్ళాంగా వుండటం కంటే— బొట్టు చెరిపేసుకొని ఒక విధవగా బ్రతకడం సుఖం ఆడదానికి..." ఆమె మాటలు శూలాల్లా అతని గుండెలో సూటిగా దిగేయి.

ఏ ఆడదీ చేతులారా తన కాపురం కూల దోసుకోదు. భర్తని దూరం చేసుకోదు.


పొయ్యి భగ భగ మండుతోంది... సునీత మెడలో చెయ్యి పెట్టింది... మోహన్ అర్థం కాని భయంతో ఆమెకేసి చూస్తూండగానే— ఆమె తాళి తెంచుకుంది...

ఇక ఒకప్పటి అతని భార్య ఆమె... ఆమె వ్యక్తిత్వం అప్పుడు తెలుసుకున్నాడు అతను...

అఫీసులో...

"ఏం రామూ! చాలా రోజులు వున్నావు ఊరిలో...?" పలుకరించింది సునీత, రెండు నెలల తరువాత వచ్చిన రామూని.

"మా వాళ్ళు సడన్‌గా పెళ్ళి కుదిర్చా



# వారఫలం

**17–4–1981 శుక్రవారం మొదలు**
**23–4–1981 గురువారం వరకు**

మేషం : మీరు కోరుకొన్న విషయాలలో అనుకూలత సిద్ధిస్తుంది. అధికారులతో, మిత్రులతో, బంధువులతో, నాలుగ్గ విధాలా సహాయం చేయనున్నారు. వారమంతా ధనాదాయంతో, సంతృప్తికరంగా ఉండే వారమే. విలువగల వస్తుసేకరణకు అనుకూలం. స్త్రీలకు : సర్వ విధాలా లాభదాయకం. ప్రయాణం చేయనున్నారు. క్రీడారంగంలో అవకాశాలు ండబోతాయి.

వృషభం : కుటుంబంలో నిర్వహించవలసిన కార్యాలకు అనుకూలత సిద్ధింపగల వారం. బంధువులకు, అనుకోకుండా సహాయం చేయనున్నారు. సంతానం, సంపాదనకు తగిన వారం. అరిష్టోద్యోగానుకూలత, వ్యాపారానుకూలత సంభవమనిభావం. స్త్రీలకు: విందు భోజనాలు, అభివృద్ధి సూచక విషయాలలో పాల్గొనటం సంభవం.

మిథునం : దండగ వ్యయం చేయవలసి రావడం, అవసర విషయాలలో జోక్యం కలగ జేసికోటం, చుట్టు ప్రక్కల వారితో కీచులాటకు దిగడంగమనింపగలుగుతారు. వ్యవహారపు చిక్కులను కూడా పరిష్కరించుకోవాలి. కృషిచేయండి. స్త్రీలకు: అధికంగా వ్యయం కనిపించడం, అవకాశాలు జారి పోవడం గమనించగలరు.

కర్కాటకం : ఈ వారం మీసహాయం కోరిన వారి కొరకు శ్రమింపవలసి వస్తుంది. వెనుక చేసికొన్న అప్పులను తీర్చటానికి తాపత్రయ పడతారు గాని లాభం లేదు. కాలం కాని నాడు ఎంత శ్రమిస్తే ఏం లాభం? ఆహార విహారాదులలో జాగ్రత్త అవసరం. స్త్రీలకు: దైవ కార్యాచరణ, ఉద్యోగంలో పెంపు, క్రీడావనిలో సదవకాశాలు చెప్పదగిన వారం.

సింహం : కుటుంబంలో అవాంఛనీయ సంఘటనలుంటాయి. అనవసరమైన గొడవలు తెకెత్తుతాయి. రావలసిన ధనం చేతికందదు. ధాన్య సేకరణలో కూడా లోపం కనిపిస్తుంది. భూ విషయమైన తగాదా కూడా సంభవం. మెలకువతో పరిష్కరించుకోవలె. వ్యాపారం యథాతథంగా సాగి పోతుంది. స్త్రీలకు : సంతాన విషయంలో చిక్కులు, ఉద్యోగంలో అనానుకూలత సంభవం.

కన్య : వ్యాపారంలో భాగస్థుల మూలాన మోసానికి గురి కాగలరు. భారీ వ్యాపారంలో ఇబ్బందులు రాగలవు. ఆశించిన ధనం చేతికందే మార్గం లేదు. తొందరతో వ్యవహరించడంతో అశాంతినెల కొంటుంది. స్త్రీలకు : వ్యాపార లాభం, ఒకానొక వ్యవహార విషయంలో అనుకూలత సిద్ధించే వారం. ఇతరులకు అపకారం చేయ తలంచుట ఏమంత మంచి పని?

తుల: పెద్ద బాధ్యతలు. ఈ వారం మీ తలమీద పడనున్నవి. డబ్బును గురించి, వివిధ మార్గములలో బాధ పడనున్నారు. నమ్మినవారి మూలాన అనానుకూలత కలుగనున్నది. ఉద్యోగ వ్యాపారాలు మాత్రం ఫలదాయకంగా ఉండగలవు. కోర్టు వ్యవహారాలలో వ్యయం అధికం. స్త్రీలకు:సర్వానుకూలం అన్ని రంగాలలో తటస్థించే వారం.

వృశ్చికం : బంధు సహాయం, మిత్ర సహకారం, గృహ విస్తరణ కార్యక్రమం చేపట్టడం, సాహిత్య కళా రంగాలలో ప్రగతి, రావలసిన డబ్బు అందటం, శారీరకంగా అంతా బాగుండే వారంగాదు. జ్వర బాధ సంభవం. స్త్రీలకు: అనారోగ్యత, అనానుకూలత, అనవసర ప్రస్తావనలో జోక్యం కలుగగల వారం. చిన్న చిన్న తగాదాలు తలెత్తగలవు.

ధనుస్సు : సాహస కార్యాలలో జోక్యం తగదు. ఎన్నో విధాల శోధనలకు గురి కాగల వారం. ఖర్చులకు డబ్బు చాలకపోవడం, అప్పు సప్పులు చేయవలసి రావడం గమనించగలరు. బంధువుల హడావుడి అధికం. క్రీడావనిలో కొందరకు, రాజకీయంగా కొందరకు నూతనావకాశాలు లభింపనున్నవి. స్త్రీలకు : తీవ్రమైన ఆలోచనలతో, గృహ కార్య నిర్వహణతో వారం జరుగుతుంది.

మకరం : చాలా సంతోషమైన వారం. ధన లబ్ధిగల వారం. ఆఖరు దినాలు అందంగా ఆనందంగా గడువనున్నవి. హరిదాసులకు, రచనా వ్యాసంగంలో పరిశ్రమించేవారికి,పౌరాణికులకు, అవకాశాలున్నవి. కృషి చేయండి. స్థిరాస్తి వ్యవహారాలలో కొంత అశాంతి పొడ సూపనున్నది. స్త్రీలకు : విలాస వస్తు సేకరణ, ప్రయాణానుకూలత చెప్ప తగిన వారం.

కుంభం : ఎన్ని ప్రణాళికలున్నా, ఎన్ని పనులు సులువుగా చేసికోవాలన్నా, నెరవేరగల వారం. గమనించి, నిశ్చయించి, ప్రయత్నించండి. సోంగళ, బుధవారాలు అనారోగ్యతకు దారి తీయగలవు. కొందరకు సభా కార్యక్రమాలలో జోక్యముండి, గౌరవం అతిశయించి, సన్మానాలకు అవకాశం గల వారం. స్త్రీలకు, సభా పత్రికా గౌరవ సమయం.

మీనం :కుటుంబంలో, వృత్తిలోనిచిక్కులు పూర్తిగా తొలగి పోగలవు. కుటుంబ సభ్యులు, మిత్రులు మీ మీద అధికాదరణం చూపగలవారు. ఆస్తి మూలాన, గృహాల మూలాన, ఆదాయం సంభవింపనున్నది. కొత్త వారి స్నేహం, మీ సహాయంలో వివిధంగా పనులు సానుకూలమయే వారం. స్త్రీలకు : అధిక విద్యార్జనకు అవకాశాలు, దూర ప్రయాణాలు సంభవం. క్రీడావనిలో అనుభవం గల వారికి నూతనావకాశాలుండగలవు.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

---

## నాకు విడాకులు కావాలి

రండి... వ్యవధి లేకుండానే అయిపోయింది'' చెప్పాడు రాము.

''ఏ తారీఖు...?''

''ఇరవై మూడున...'' అన్నాడు.

''విచిత్రం చూసేవా రామూ! ఆ నాడే నాకు విడాకులు మంజూరయినాయి'' నవ్వుతూ తేలిగ్గా చెప్పింది సునీత.

అప్రతిభుడయ్యాడు రాము. షాక్ తిన్నట్లు చూసాడు— ''ఏమిటండీ ఈ దారుణం?'' బాధగా అడిగాడు.

నవ్వింది సునీత—''ఏ నాటిదో ఋణం... తీరిపోయింది. దట్సాల్'' తేలిగ్గా అనేసింది.

''ఇంత జరిగినా నాకు ఒక్క ముక్క తెలియనివ్వలేదేం!?''

''తెలిస్తే ఏం చేసేవారు?'' ఎదురు ప్రశ్నించింది సునీత.

క్షణంసేపు సందేహించాడు రాము.

''మీ చేతిని అందుకుని వుండేవాణ్ని'' చెప్పాడు.

''రా మూ! నీ మీద నాకు వున్న అభిమానం పోగొట్టుకోవద్దు'' గట్టిగా చెప్పింది సునీత.

రామూ ఆశ్చర్యంగా చూసాడు. తనేం తప్పు మాట్లాడాడు? కాని మాట ఏం అన్నాడు?

''ఏ మగాడికి నా జీవితంలో స్థానంలేదు'' చెప్పింది.

''అన్నిసుఖాలకీ దూరంగాబ్రతుకుతారా?'' జాలిగా ప్రశ్నించాడు రాము.

''ఏది సుఖం? ఆయనతో సంసారంకంటే ఇదే నాకు సుఖం. నేను ఒంటరిదాన్ని కాను. నాకు నా బాబున్నాడు. వాడే నా కంటి వెలుగు. వాడికోసమే నేను బ్రతుకుతాను. నా చేతులమీదుగా వాణ్ణి పెంచుకుంటాను. ఆడది కోరుకునే మగాడిగా వాణ్ణి తయారు చేస్తాను... లక్షమంది మగాళ్ళలో కాగడావేసి వెతికినా కనిపించని మగవాడిగా— నా బాబుని పెంచుతాను...'' సునీత కళ్ళల్లో వెలుగు... మాటల్లో పట్టుదల... గొంతులో స్థిరత్వం ఆమె దృఢ నిశ్చయాన్ని తెలుపుతున్నాయి.